సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 12 సెప్టెంబర్ 2024
పేజీలు 8



రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధికి రూ.2కోట్లు అందించిన జీఈఎఫ్

వివరాలు 8లో

# కష్టమొచ్చిన ప్రతిఒక్కరి నష్టాన్నీ గణిస్తాం

- ఎవరైనా మిగిలి ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- 12న సచివాలయంలో సంప్రదిస్తే ఎన్యూమరేషన్ బృందాన్ని పంపి వారి నష్టాన్నీ నమోదుచేస్తాం
- ప్రజలను బాధనుంచి గట్టెక్కించేందుకు అన్ని విధాలా సహాయసహకారాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** విజయవాడ, పరిసర వరద ప్రభావిత ప్రాంతాల్లో గృహాలకు, వ్యాపార వాణిజ్య ఆస్తులకు జరిగిన నష్టాన్ని యాప్ లో నమోదుచేసే ప్రక్రియ అర్బన్ ఏరియాలో దాదాపు పూర్తికావొచ్చిందని, 2

## వరద నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూడండి



వివరాలు 2లో



2

## 12న జిల్లాలో కేంద్ర బృందం పర్యటన



## వైభవంగా గణేశ నిమజ్జనం

### ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్. డిల్లీరావు

**విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతాంగం సుఖ సంతోషాలతో... పాడిపంటలతో జీవించేందుకు ఎటువంటి విఘ్నాలు రాకుండా బొజ్జ గణపతి ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్. డిల్లీరావు అన్నారు. తాడేపల్లిలోని ఆర్ ఎల్ గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ నివాసితులు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలు బుధవారం వైభవంగా జరిగిన నిమజ్జనంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు కాటకాలు లేని సుభిక్షమైన రాష్ట్రం కోసం రాష్ట్ర వ్యాప్తంగా గణేశుని పూజించటం ఒక మంచి సంస్కృతిగా అందరూ పాటించడం అభినందనీయమన్నారు. హిందువులు జరుపుకునే అన్ని పర్వదినాలు వినాయక చవితి తర్వాతే ప్రారంభమవుతాయని వివరించారు. పురాణేతిహాసాలలో సైతం వినాయకునికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఐదు రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న వినాయక నిమజ్జనం కూడా సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్న అపార్ట్మెంట్ నివాసితులను అభినందించారు. వినాయక చవితి పూజలో ఉపయోగించే వివిధ రకాల వృక్షాల నుంచి సేకరించిన ఆకులలో కూడా ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉంటాయన్నారు. క్రమం తప్పకుండా వేడుకలు నిర్వహిస్తున్న నిర్వాహకుల ఆధ్యాత్మిక సేవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. మిగతా 2లో...



అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజల్ని

# ఆదుకోండి

రోడ్లు, డ్రెయిన్లు, పంటపొలాలు, అనేకమంది ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి

వరదల వల్ల కృష్ణా జిల్లాలోని ప్రజలు తీవ్రంగా నష్టపోయారు

కృష్ణా జిల్లాలో జరిగిన నష్టాన్ని కేంద్ర విపత్తు అధికారులకు వివరించిన ఎంపీ బాలశౌరి

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజల్ని ఆదుకోండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టపరిహారాన్ని అంచనా వేయడానికి బుధవారం కేంద్రం నుంచి వచ్చిన విపత్తుల ఇంటర్ మినిస్ట్రల్ సెంట్రల్ సభ్యులతో ఎంపీ బాలశౌరి సమావేశమయ్యారు. వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్లు, పంట పొలాలు దెబ్బతిన్నాయని ఎంపీ వివరించారు. కృష్ణా నది, బుడమేరు వరదల వల్ల అనేక మంది ప్రజల ఇళ్లు ధ్వంసమయ్యాయని, కొందరి ఇళ్లు పూర్తిగా నీటమునిగాయని అన్నారు. అధికారుల సమావేశం అనంతరం ఏపీ విపత్తుల రాష్ట్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ని ఎంపీ బాలశౌరి, సంబంధిత అధికారులు కలిసి పరిశీలించారు. అవనిగడ్డ నియోజకవర్గం గొల్లలమొద వద్ద కృష్ణా నది నీరు సముద్రం నుంచి ఎగదన్నడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిందని ఫొటోలను అధికారులకు చూపించారు. అదేవిధంగా బుడమేరు, కృష్ణా నది పరివాహ ప్రాంతంలో డ్రెయిన్లు, ఇళ్లు, విద్యుత్తు, చేపలు, రొయ్యల చెరువులు దెబ్బతినడం, పంట పొలాలు నష్టాన్ని వివరించారు. అధికారులు సైతం పలు వివరాలు సేకరించారు, జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎంపీకి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అధికారులు వ్యవసాయ శాఖ డైరెక్టర్ వాగ్ మెర్, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ సలహాదారు కౌల్, మోర్త్ చీఫ్ ఇంజినీర్ రాకేష్ కుమార్, ప్రదీప్ కుమార్, ఇస్రో శాస్త్రవేత్త శర్మ, కృష్ణా కలెక్టర్ బాలాజీ, ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేశ నిమజ్జనం



భారీ వర్షాలు వరదలు వలన నష్ట ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు దిల్లీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు గొట్టిముక్కల వెంకట రామారావు అడుసుమిల్లి కృష్ణ ప్రసాద్ మలినీడి మధుబాబు ఉయ్యాల శేఖర్ వేమూరిప్రసాద్ చలసాని సతీష్ యార్లగడ్డ ఉపేంద్ర నాగిరెడ్డి నరేంద్రబాబు కంటే రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టమొచ్చిన ప్రతిఒక్కరి నష్టాన్నీ గణిస్తాం

(మొదటిపేజీ తరువాయి)



గ్రామీణ ప్రాంతంలోనూ శరవేగంగా జరుగుతోందని.. అయితే ఇంకా ఎవరైనా మిగిలిఉంటే వారు ఈ నెల 12న తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదిస్తే ఎన్యూమరేషన్ బృందాన్ని పంపి, నష్ట నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. కలెక్టర్ సృజన బుధవారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ వరద ప్రభావంపడిన 32 వార్డులు, అయిదు గ్రామాల్లో రక్షణ, ఉపశమన చర్యలు విజయవంతంగా చేయడం జరిగిందని.. ఇప్పుడు పునరావాస చర్యలను ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నెల 9వ తేదీన నష్ట నమోదు ప్రక్రియ ప్రారంభించామని, బాధితులను ముంపు నష్టాల నుంచి బయటపడేసేందుకు ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2,32,000 కుటుంబాలకు సంబంధించిన నష్ట గణాంకాలను నమోదు చేయడం జరుగుతోందని.. ఒకవేళ ఇల్లు విడిచి బయటికి వెళ్లినా, ఎన్యూమరేషన్ బృందం ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో లేకున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఈ నెల 12న తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. నష్ట గణనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్లలో సబ్ కలెక్టర్ కార్యాలయం (0866 2574454), విజయవాడ మున్సిపల్ కార్యాలయం (8181960909) సంప్రదించి ఎన్యూమరేషన్‌ను పూర్తిచేయించుకోవచ్చుని వివరించారు. నందిగామ, జగ్గయ్యపేట, తిరూవూరు తదితర ప్రాంతాల్లోనూ ఎన్యూమరేషన్‌కు బుధవారం మధ్యాహ్నం యాప్ అందుబాటులోకి వచ్చిందని.. ఈ ప్రాంతాల్లోనూ నష్టగణనను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిచేస్తామని కలెక్టర్ సృజన తెలిపారు.

**అన్ని విధాలా అండగా నిలిచేందుకు కృషి**

రిలీఫ్ అంటే కేవలం ఆహారం, ఆర్థిక సహకారమే కాకుండా బాధితులకు ఎన్ని విధాలా సహాయం అందించాలో అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని.. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధితులకు చేసే సహాయం రియాక్టివ్‌గా కాకుండా ప్రో యాక్టివ్‌గా (క్రియాశీలంగా) ఉండాలని ముఖ్యమంత్రి నిర్దేశించారని.. ఈ క్రమంలోనే బాధితుల వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రికల్ రిపేర్లు వంటివి చాలా తక్కువ ధరలో చేయించడం జరుగుతోందని.. అవసరమైతే ప్రభుత్వమే రాయితీతో ఇవన్నీ చేయించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అందరూ సమష్టిగా విజయవాడను పూర్వ స్థితికి తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని కలెక్టర్ సృజన పిలుపునిచ్చారు.

# 12న జిల్లాలో కేంద్ర బృందం పర్యటన





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్ట అంచనాకు కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కేంద్ర బృందం గురువారం ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. కలెక్టర్ సృజన బుధవారం కలెక్టరేట్‌లో కేంద్ర బృందం పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై ఇరిగేషన్, మునిసిపల్, ఆర్ అండ్ బీ, గ్రామీణ నీటిసరఫరా, వ్యవసాయం, ఉద్యాన, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్‌కు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ విజయవాడ, పరిసర ప్రాంతాలతో పాటు జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా తలెత్తిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కేంద్రం బృందం గురువారం జిల్లాలో పర్యటించనుందని తెలిపారు. ఈ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చిత్రప్రదర్శనతో పాటు క్షేత్రస్థాయి సందర్శనకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రకాశంబ్యారేజ్‌కు జరిగిన నష్టం, బుడమేరు డైవర్షన్ ఛానల్ (బీడీసీ)కి పడిన గండ్లు, వాటిని పూడ్చేందుకు తీసుకున్న చర్యలు తదితరాలతో పాటు ఇబ్రహీంపట్నం, రాయనపాడు తదితర ప్రాంతాల్లో వ్యవసాయానికి జరిగిన నష్టం, జక్కంపూడి, సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటిస్తుందని వివరించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రహదారులు తదితరాలకు జరిగిన నష్టాన్ని కూడా కేంద్రబృందం పరిశీలించనున్నట్లు తెలిపారు. నష్ట అంచనాలనూ పూర్తిస్థాయిలో కేంద్రానికి నివేదించే విధంగా డాక్యుమెంటేషన్‌ను కూడా బృందానికి అందించనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.

# వరద నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూడండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వరద నీరును నిలువ ఉండకుండా చూసుకోవాలని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం వరద ప్రభావిత ప్రాంతాలైన నందమూరి నగర్, వాంబే కాలనీ, కండ్రిక సెంటర్, సివిఆర్ ఫ్లైఓవర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ ధ్యానచంద్ర పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా నందమూరి నగర్ లో పర్యటించి అక్కడ ఉన్న భూగర్భ డ్రైనేజీను, పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఒకటైన నందమూరి నగర్ లో అక్కడున్న ప్రజలతో మాట్లాడి విజయవాడ నగరపాలక సంస్థ వారు పైప్లైన్ ద్వారా తాగునీటి కులాయికి సరఫరా చేస్తున్న నీటిని కేవలం వాడుటకు మాత్రమే ఉపయోగించాలని, తాగుటకు టాంకర్లతో సురక్షితమైన త్రాగు నీటిని సరఫరా చేస్తున్నామని, కేవలం ఆ నీటిని తాగమని ప్రజలను కోరారు. రోడ్డుమీద ఉన్న నీటి నిల్వలను వెంటనే తీసేయాలని, ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు తరచూ బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయాలని, ప్రజలను ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని సత్వరమే కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరదలో కొట్టుకు వచ్చిన వ్యర్థాలను తొలగించడానికి విజయవాడ నగరపాలక సంస్థ 465 వాహనాలతో, వరద ప్రభావితమైన ప్రతి డివిజన్లో పారిశుధ్య






నిర్వహణ విస్తృతంగా చేస్తుందని అన్నారు. పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ సహకారంతో 184 ట్రాక్టర్లు, 122 టిప్పర్లు, 65 జెసిబి లు, 22 బోబ్కాట్ లు,13 డోజర్లు,7 ప్రొసీలైనర్లు, 2 క్రేన్లు, 25 కంపెక్టర్లు, 23 ఎయిర్ టెక్ మెషిన్లతో వరద ప్రభావిత ప్రాంతాలలో వరదనీరు ను తీసి పెడతారని శుభ్రపరుస్తున్న పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇతర పురపాలక సంస్థ లు నుండి వచ్చిన 6,830 పారిశుధ్య కార్మికులతో, 950 శానిటరీ సూపర్వైజర్లతో, 62 శానిటరీ నోడల్ ఆఫీసర్లతో, 149 పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ, వార్డ్ సచివాలయ స్పెషల్ ఆఫీసర్లతో, 32 వార్డ్ స్పెషల్ ఆఫీసర్లతో, ప్రతి వార్డ్ కీ ఒక ఐఏఎస్ వార్డ్ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో శరవేగంగా పారిశుధ్య నిర్వహణ జరుపుతున్నందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరద ప్రభావితమైన ప్రతి వార్డ్ లో త్వరితగతిన పారిశుధ్య నిర్వహణను పూర్తి చేసి, ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

# రైతుల రుణాలు పూర్తిగా రద్దుచేయాలి





## కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య డిమాండ్

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** వరద, అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల రుణాలను పూర్తిగా రద్దుచేయాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చల్లపల్లి మండలం వెలివోలు, మంగళాపురం గ్రామాల్లో బుధవారం పర్యటించి వరదలు, వర్షాల కారణంగా నీటమునిగిన వాణిజ్య పంటలు, పట్టుపురుగుల షెడ్లు, పొలాలను పరిశీలించారు. రైతులను పరామర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ, బుడమేరు పొంగి విజయవాడ నగరం ముంపుకు గురైతే, వరదలు, వర్షాల కారణంగా నదీపరీవాహక ప్రాంతాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంతటి ఘోరవిపత్తు సంభవించినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ జాతీయ విపత్తుగా ప్రకటించకపోవటం బాధాకరమన్నారు. వెలివోలులో పట్టు రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలనీ, ఒక్కొక్క షెడ్డుకు రూ. నాలుగు లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. తమ భూములు ఆన్లైన్ చేయలేదని రైతులు చెబుతున్నారనీ భూపోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ జరిగిన భూములను ఇప్పటి వరకు ఆన్లైన్ చేయకపోవటం ప్రభుత్వ అధికారుల తప్పిదం కాదా అని ప్రశ్నించారు. తక్షణమే భూములను ఆన్లైన్ చేయాలనీ, నిబంధనలు సడలించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు.

వరికి ఎకరాకు రూ.50వేలు, వాణిజ్య పంట లైన అరటి, కంద, పసుపు పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరదలలో ఇప్పటి వరకు సుమారు 40 మంది చనిపోయారనీ, ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల చొప్పున పరిహారం అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాల న్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి. ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడు యలమందరావు, పరుచూరి శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి టి. తాతయ్య,ఇడ సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్బాబు, రైతుసంఘం నేతలు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రామారావు, వేమూరి రత్నగిరిరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, కొర్రపాటి ముఖర్జీ, చంద్ర సుబ్బారావు, పెనుమత్స ప్రభాకరరావు, రాజారత్నం, నాగమల్లి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రిమిలేయర్ విధానంపై మాల యోధుల సంక్షేమ సంఘం ఆందోళన



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు పట్టణంలో మాల యోధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టి వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం ఆందోళన చేపట్టారు. అంబేద్కర్ వాది చేబత్తిన కోటేశ్వరరావు(మున్న) మాట్లాడుతూ దళితుల్లో ఐక్యత విచ్ఛిన్నం చేసే దిశగా తీర్పు ఉన్నట్లు పేర్కొన్నారు. క్రిమిలేయర్ అనే విధానం ఎంతో దారుణం అన్నారు. వర్గీకరణ, క్రిమిలేయర్ విధానాన్ని విభేదిస్తూ ఆందోళన కొనసాగిస్తామన్నారు. తమ ఉద్యమానికి మాదిగలు సహకరించాలని కోరారు. ఒకరికి ఒక్కసారే రిజర్వేషన్ ప్రాతిపదికన క్రిమిలేయర్ ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ఈ విధంగా ఎస్సి, ఎస్టి లను విడదీసే తీర్పును వ్యతిరేకిస్తూ పోరాడేందుకే మాల యోధుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనాదిగా అగ్రకులాల అణచివేతను ఎదురిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేసిన తరువాత బడుగు బలహీన వర్గాలు చదువుల్లోనూ, ఉపాధిలోను ముందడుగు వేసిన నిజాన్ని ఏ ఒక్కరు మర్చిపోకూడదన్నారు. అలాంటి రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ పొందడానికి క్రిమిలేయర్ అనే విధానాన్ని అడ్డుపెట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ అమలులో ఇలాంటి విధానాలను ఎల్లవేళలా వ్యతిరేకిస్తామని, సమైక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్డిఓ భవాని శంకరి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు నత్తా నాగేశ్వరరావు, కాలి సురేష్, రాజ్ కుమార్, రుద్రపాటి ప్రసాద్, పిల్లా చరణ్, కృష్ణంరాజు, తులిమెల్లి ఇశ్రాయేలు, రాజ్ కుమార్, ఉదయరాజు, సభ్యులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు వెంకట్ చేసిన సేవలకు వల్లభనేని బాలశౌరి ప్రశంస



**గన్నవరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** విపత్తు క్లిష్టమైన సమయంలో కష్టకాలంలో ఉన్న వరద బాధితులకు విజయవాడ, గన్నవరం నియోజకవర్గంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సంకాబత్తుల వెంకట్ చేసిన సేవలు చాలా చాలా ప్రశంసనీయమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో విపత్తు కష్టకాలంలో ఉన్న ప్రజలకు సేవాకార్యక్రమాలు చేసిన వారికి మంగళగిరి జనసేన రాష్ట్ర కార్యాలయంలో బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో విపత్తు సమయంలో ప్రజలు కష్టకాలంలో ఉన్న ప్రజలకు సామాజిక బాధ్యతతో చేసిన సేవలను గుర్తించి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సత్కరించడం, బాధ్యత పెంచిందని ఆయన అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆహర పదార్థాలు నిత్యావసర వస్తువులు బిస్కట్లు మందులు, దుప్పట్లు, పాల ప్యాకెట్స్ పంపిణీ వంటి సామాజిక సేవాకార్యక్రమాలు చెయ్యడం జరిగిందని వెంకట్ అన్నారు. నా సేవలను గుర్తించి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కి వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విపత్తు కష్టకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్వయంగా చూసానని వెంటనే స్పందించి సామాజిక బాధ్యత సేవాకార్యక్రమాలు చెయ్యడం జరిగిందని, వరద బాధితులు ఆవేదన కష్టాలు స్వయంగా విన్నానని, మా సంస్థ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సహాయం చేసామని, సర్వీస్ తీసుకున్న వారి కళ్ళల్లో చూసిన ఆనందం వలన ఎంతో ఆత్మ సంతృప్తి కలిగిందని వెంకట్ తెలిపారు అలాగే దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా,వైద్య,రవాణా,భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, రక్తదానం పై అవగాహన కల్పించి ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నామని, అలాగే పేదలకు, వృద్ధులకు, వితంతువులకు, విద్యార్థులకు, అనాధులకు చేయూత అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు విస్తరిస్తామని ప్రభుత్వంతో పాటుగా, కార్పొరేట్ సంస్థల, దాతృత్వాన్ని కలిగిన దాతలు ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలని వెంకట్ కోరారు. గన్నవరం నియోజకవర్గంలో సూర్య మెడికల్ స్టోర్ అధినేత కమ్మిలి వీర వెంకట సూర్యనారాయణ, సభ్యులను సత్కరించడం జరిగింది. గన్నవరం నియోజకవర్గం నాయకులు అడపా దేవుళ్ళు బాబు యం.పీ వల్లభనేని బాలశౌరి చే దగ్గర ఉండి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులను సత్కారం చేయించడం సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రైల్వే గార్డుల ధర్నా

**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** లైన్ బాక్సలను అనుమతించాలని దక్షిణ మధ్య కార్మిక్ సంఘ్ విజయవాడ రైల్వే స్టేషన్ 6వ నంబర్ ఫ్లాట్ వద్ద ఉన్న వారి కార్యాలయంలో దగ్గర ధర్నా నిర్వహించారు. తిరిగి వెంటనే లైన్ బాక్స్ వ్యవస్థ ను ప్రారంభించాలని ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పూర్ణచంద్రరావు, ఆల్ ఇండియా గాడ్స్ కౌన్సిల్ డివిజనల్ సెక్రటరీ కె.మోహన్ దాస్, జోనల్ ట్రెజరర్ ఎండీ నజీర్ అహ్మద్, ఇతర రైలు మేనేజర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాస విధానాన్ని సమూలంగా మార్చటానికి సిద్ధంగా ఉన్న లీడ్ గ్రూప్ టెక్ బుక్




**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతి పెద్ద స్కూల్ ఎడెక్ కం పెనీ, లీడ్ గ్రూప్, సాం ప్రదాయ పాఠ్యపుస్త కం- ఆధారిత అభ్యా సాన్ని మార్చడానికి రూపొందించిన తెలివై న పుస్తకమైన టెక్ బుక్ ని ఈరోజు విడుదల చేసినట్లు ప్రకటించింది. నేడు పాఠశాల విద్యార్థులలో కీలక అభ్యాస సవాళ్లను పరిష్కరించడానికి టెక్ బుక్ మూడు అత్యాధునిక సాంకేతికతలను, ఎన్‌సిఎఫ్ సమలేఖన పాఠ్యాంశాలను తీసుకువస్తుంది. లీడ్ గ్రూప్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ సుమీత్ మెహతా మాట్లాడుతూ, “శతాబ్దాలుగా, తరగతి గదులలో విద్య యొక్క ప్రా థమిక సాధనం, పాఠ్య పుస్తకం మారలేదు. అయితే ఏఐ, ఎఆర్ /విఆర్ పరి శ్రమలలో వ్యక్తిగతీకరించిన, మట్టి -మోడల్, గేమిఫైడ్ అనుభవాలకు ప్రపంచాన్ని తరలించాయి.

## ఎస్ఎంఈ ఎంపవరింగ్ ఇండియా అవార్డ్స్ విజేతగా ది వాటర్ బేస్ లిమిటెడ్



**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ఎస్ఎంఈ ఎంపవరింగ్ ఇండియా అవార్డ్స్ 2024 విజేతగా ది వాటర్ బేస్ లిమిటెడ్ ఎంపికయింది. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన కార్యక్రమం లో కేంద్ర టెక్స్టుటైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా వాటర్ బేస్ డైరెక్టర్ రమాకాంత్ ఆకుల అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో ఫుడ్, అగ్రో, హార్టికల్చర్ ప్రోడక్ట్స్ విభాగంలో విజేతగా నిలిచిందన్నారు. వాటర్‌బేస్ ఎంపవరింగ్ ఇండియా అవార్డ్స్ 2024లో రొయ్యల ఆక్వా కల్చర్, ఆహారం, వ్యవసాయం, ఉద్యానవన ఉత్పత్తులు విభాగంలో అగ్రగామిగా నిలిచి విజేతగా ఎంపికైంది. నాణ్యత, కస్టమర్ సంతృప్తి, నమ్మకమైన పని తీరు పట్ల నిబద్ధతతో పాటు భారతీయ ఆక్వాకల్చర్ పరిశ్రమకు వాటర్‌బేస్ అందించిన ముఖ్యమైన సహకారం ఈ అవార్డుతో గుర్తించబడిందన్నారు. ఆహారం, వ్యవసాయం, హార్టికల్చర్ విభాగంలో విజేతగా ఎంపికైనందుకు మేము చాలా సంతోషిస్తున్నామన్నారు. ఈ గుర్తింపు ఈ రంగంలో మా సహకారాన్ని ప్రతిబింబించడమే కాకుండా మా సంస్థలోని ప్రతి సభ్యుని కృషి, అభిరుచి ఆవిష్కరణలను కూడా హైలైట్ చేస్తుందని, ఈ స్థాయికి చేరుకోవడంలో తమకు సహాయపడిన మా కస్టమర్‌లు, భాగస్వాములు, కమ్యూనిటీ యొక్క విశ్వాసం, వారు అందించిన మద్దతుకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## బాధితులకు అంగన్వాడీ పిల్లలు ఆర్థిక చేయూత

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** పట్టణంలో 9,10 వ వార్డులలో గల అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కె. సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలు వరద బాధితుల సహాయార్థం 10,116లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య స్కూలు పిల్లలను, టీచర్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, పున్న ఉపేంద్ర, టీచర్లు ఎం.వెంకటరమణ, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలి



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** ఈనెల 10వ తేదీ బూదవాడ గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన లావుడియా నాగేశ్వరరావు కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని బూదవాడ గ్రామంలో నాగేశ్వరరావు కుటుంబాన్ని బుధవారం సిఐటియు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నాగేశ్వరరావు కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, వారిలో పెద్దమ్మాయి అంగవైకల్యంతో ఉందని కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న నాగేశ్వరరావు మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందన్నారు. కాబట్టి తక్షణమే ఆ కుటుంబానికి తగిన పరిహారాన్ని ఇచ్చి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోటా రవికుమార్, దంతాల నరేంద్ర, మూడవత్ కృష్ణ, వివి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి మహోత్సవాలు



**నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** పట్టణంలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం 11వ వార్డు విజయ టాకీస్ సెంటర్లో ప్రణీత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలలో టిడిపి టౌన్ ఉపాధ్యక్షులు కొప్పాకుల ( ఏ వన్) శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. దాములూరు, గొల్లమూడి పలు గ్రామాలలో ఐదు రోజులుగాపూజలు అందుకున్న గణనాథులను పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసి మేళ తాళాలు మంగళ వాయిద్యా నడుమ గ్రామంలో ఊరేగించి, మోనేటిలో స్వామివారిని నిమజ్జనం చేశారు. ముక్కోటి మహా మండపంలో మహాగణాధిపతి కి పంచామృత అభిషేకాలు సామూహిక లక్ష్మీ గణపతి పూజలు జరిగాయి, వాసవి మార్కెట్లో మహా గణాధిపతి విశేష అర్చనలు మహాలక్ష్మి హోమం పూజలు జరిగాయి. రైతు బజార్ లో ఏర్పాటు చేసిన గణపతి మందిరం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. రైతు పేట గాంధీ సెంటర్ మెయిన్ బజార్,కూరగాయల మార్కెట్ నెహ్రూ నగర్ పాత బస్టాండ్ లో గణేష్ మందిరాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న లక్ష్మీపురం రోడ్డుకు మోక్షం



**నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు లక్ష్మీపురం రోడ్డు గత పది రోజులుగా వర్షాల కారణంగా రోడ్డు ధ్వంసం అవడం రాకపోకలకు ఆటంకం పై పలు సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. రోడ్డు సమస్యపై ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి తన దాతృత్వం మరోసారి చాటుకొని రోడ్డు రోడ్డుపై గ్రావెల్ గ్రావెల్ తోలిచ్చి డోజర్ తో లెవెల్ చేశారు. రోడ్డుపై రాకపోకలు సక్రమంగా కొనసాగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏసీపీకి ఫిర్యాదు



**నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో జరిగిన అరాచక చర్యలపై నాలుగు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రవి కిరణ్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మీడియా తో మాట్లాడుతూ అధికారం ఉందనే అహంకారంతో టిడిపి నేతలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఏర్పాటుచేసిన మహానేత రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను లక్ష్యంగా చేసుకొని దాడులుకు పాల్పడుతున్నారని జగన్ మోహన్ రావు మండిపడ్డారు. విగ్రహాలు, శిలాఫలకాలు ఏం చేశాయని దాడులకు పాల్పడుతున్నారో అర్థంకావడం లేదని అని చెప్పారు. విగ్రహాలను ధ్వంసం చేయడం, చెప్పుల దండలు వేయడం వంటి చర్యలు దివంగత నేతలను అగౌరవపరచడమేనని తెలిపారు.గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇటువంటి చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. దాడులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే తిరిగి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి నేతల అరాచకాలను ప్రతిఘటించి, ఘర్షణ వాతావరణ సృష్టించి నందిగామ కు చెడ్డ పేరు తీసుకురావటం ఇష్టం లేకనే సంయమనం పాటిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు శాంతియుత జీవనాన్ని అందించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని, మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని, ఇకపై దాడులకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా టిడిపి నేతలు తీరు మార్చుకొని నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వరద బాధితులకు ఐవీఎం ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** వరద బాధితులకు ఐవీఎం ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం ఆముదార్లంక గ్రామంలో రూ.4.80లక్షల వ్యయంతో 400 మంది నిరుపేద వరద బాధితులకు ఐవీఎం ట్రస్ట్ చైర్మన్ డా. వేములపల్లి సురేష్.. రోజా దంపతుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, యువనేత మండలి వెంకట్రామ్మ ముఖ్య అతిథులుగా పాల్గొని ఐవీఎం డైరెక్టర్ రోజాతో కలిసి బాధితులకు సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక స్వచ్ఛంద సేవాసంస్థగా ఐవీఎం నిలిచిందన్నారు. విపత్తుల సమయాల్లో సామాజిక బాధ్యతగా సేవలు అందిస్తున్న ఐవీఎం సురేష్.. రోజా దంపతులను అభినందించారు. ఐవీఎం ట్రస్ట్ డైరెక్టర్ రోజా మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో వరద బాధిత గ్రామాల్లో రూ.12లక్షల వ్యయంతో 1500 మంది బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ నడకుదిటి ఆదిలక్ష్మి, టీడీపీ నేతలు ముమ్మనేని నాని, అయినపూడి భానుప్రకాష్, కార్యదర్శి కమతం నాగరాణి, వీఆర్వో అవనిగడ్డ నాగేశ్వరరావు, కె.కిరణ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వరద బాధిత గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణం

**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** వరద ముంపు బారిన పడిన నియోజకవర్గంలోని ఐదు లంక గ్రామాల్లో రూ.అయిదు కోట్లతో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వరద బారిన పడిన లంక గ్రామాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తుందని తెలిపారు. లంక గ్రామాల్లో వాణిజ్య పంటలకు జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో నమోదు చేసి రైతాంగాన్ని ఉదారంగా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కూలిన ఇళ్ల స్థానంలో పక్కా గృహాల నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. జరిగిన అపార నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కరకట్టను పటిష్టపరచాలి కృష్ణా కరకట్టను పటిష్టపరచాల్సిన అవసరం ఉందన్నారు. 11 లక్షల క్యూసెక్కుల వరదనీటిని తట్టుకునేలా కరకట్ట నిర్మాణం జరిగిందనీ, కరకట్టను పటిష్టపరిచి ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో వరద తీవ్రత పెరిగినా కోతకు గురికాకుండా తట్టుకునేలా కరకట్టను పునఃనిర్మాణం చేయాలని తెలిపారు.

# సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదానం



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** మండలంలోని బూదవాడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన గ్రామంలోని విపరీతమైన నష్టం వాటిల్లింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామములోని ఎస్టీ కాలనీలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలకు పాలేరు పొంగిపొర్లి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అనేక ఇల్లు నేలమట్టం కావటం, ఇండ్ల గోడలు పడిపోయాయని, ఇంట్లోని గల సామాన్లు, గ్యాస్ బండలు, బట్టలు, కుట్టు మిషన్లు, బియ్యం, ధాన్యం వరద ఉధృతికి కొట్టుకొని పోయాయి అన్నారు. పంట భూములు సైతం కొట్టుకొని పోయి తీవ్ర నష్టం వాటిలిందని, పంటలు మునిగిపోయి తీవ్ర నష్టం వాటిలిందని తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారాన్ని అంచనావేసి వెంటనే నష్టపరిహారాన్ని అందించాలన్నారు. వరదల వలన ఇబ్బందులు పడిన వారిని ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్థానికంగా ఉన్న సిమెంట్ కంపెనీ కేవలం రెండు రోజులు మాత్రమే బాధితులకు ఆహారాన్ని పెట్టి చేతులు దులుపుకుందన్నారు. ఇంత నష్టం జరిగిన కూడా ప్రభుత్వానికి గ్రామం కనపడటం లేదన్నారు. వరదలు వచ్చి 11 రోజులు అవుతున్న ఈ గ్రామానికి ఏ విధమైన సహాయం చేయలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టరేట్ లో ఉండి ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు కానీ ఈ గ్రామం ఏ పాపం చేసుకుందో అటువంటి సహాయం అందుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వరదల వలన పాలేరు నుండి రానున్న కాలంలో మరింత నష్టం జరిగే అవకాశం ఉందని తక్షణమే బూదవాడ, రెడ్యానాయక్ తండ గ్రామాలకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మించాలన్నారు. బూదవాడ బ్రిడ్జి నుండి రెడ్యానాయక్ తండా వెళ్లే రోడ్డు పాలేరుకు అవతల వైపు నుండి సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోట రవికుమార్, షేక్ గౌస్ మియా, కె వెంకటేశ్వరరావు, దంతాల నరేంద్ర, కరుణ, బి రాము, మీరా సాహెబ్, భాస్కర్, భూషమ్మ, కోటా కృష్ణ, సిహెచ్ పాపయ్య, దంతాల వెంకటేశ్వర్లు, ఎం కృష్ణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి బాలాజీ, బి కోటియ రమేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చదువు దేశ అభ్యున్నతికి పునాదిరాళ్లు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మారుతున్న సమాజంలో మహిళలు చదువు పట్ల ముందుకు వస్తున్నారని చదువుతో దేశ అభ్యున్నతికి పునాదిరాళ్లుగా ఉపయోగపడుతున్నారని కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గొర్రె పాటి గోపీచంద్ అన్నారు. మచిలీపట్నం కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మచిలీపట్నం ప్రభుత్వ బాలికల లేడీ యాంతుల్ కళాశాలలో 50,000 రూపాయలు ఖరీదుతో 425 మంది విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గొర్రెపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు కార్పొరేట్ కళాశాలలో గదులు ఖాళీ అవుతున్నాయని ప్రభుత్వ కళాశాలలో అధిక అడ్మిషన్ వల్ల నూతన రూములు నిర్మించవలసిన అవసరం ఉందని మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో త్వరలోనే కళాశాలలో నూతన గదులు నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చేరే పేద మధ్యతరగతి విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ప్రతి ఏడాది ఐడీ కార్డులు యూనిఫామ్‌లు ఫీజులు కూడా చెల్లిస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలలో కళాశాల విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో గుర్తింపులు పొందారని ఇటీవల జరిగిన లా సెట్‌లో ఈ కళాశాల విద్యార్థినికి 81 వ ర్యాంకు రావటం విద్యా ప్రమాణాలు తెలియజేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం కళాశాల అభివృద్ధి కోసం కొన్ని శ్రీనివాసరావు సాయ సహకారాలు మరువలేని అని అన్నారు. డివిజన్ ఇన్చార్జి మాజీ కౌన్సిలర్ స్వామి మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో ఉన్న ఏకైక మహిళా జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.సుందర లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ లంకిశెట్టి హరినాథ్ బాబు అధ్యాపకులు విజయశ్రీ, కళ్యాణి, మమత, సురేష్ మున్వర్ సాజిదా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని ఊరేగింపు

### లాంఛనంగా ఊరేగింపును ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగిన గణనాధుని నవరాత్రులు ఐదో రోజు గణనాథుని ఊరేగింపును జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు లాంఛనంగా ప్రారంభించారు. పందిరి వద్ద టెంకాయ కొట్టి గణనాథుడికి ఎస్పీ ఘనంగా వీడ్కోలు పలికారు. ఊరేగింపులో ఉత్సాహంగా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. తీన్మార్ డబ్బులతో అంగరంగ వైభవంగా ఊరేగింపు సాగింది. మంగినపూడి బీచ్ లో గణనాథుడి పోలీసులు నిమజ్జనం చేశారు.

## వరద బాధితులకు అండగా ఉంటాం

### ఏపీలో కృష్ణా నదికి ఎన్నడూ రానంత వరద : ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని అల్లూరు, పెద్దాపురం, జుజ్జూరు, వెల్లంకి గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేశారు. ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. దశాబ్దాల కాలంలో ఇటువంటి విపత్తును ఎన్నడూ చూడలేదన్నారు. సీఎం చంద్రబాబు కార్యదక్షత వల్లే నేడు ముంపు బాధితులు ఈ విపత్తు నుంచి గట్టెక్కారని తంగిరాల సౌమ్య అన్నారు.అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులు వరద సహాయక చర్యల్లోనే ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు పది రోజుల పాటు కలెక్టరేట్లోనే ఉండి వరద సహాయక చర్యలపై పర్యవేక్షించారన్నారు. వరదల వల్ల అపార నష్టం సంభవించిందన్నారు. లక్షలాది ఇళ్లు నీట మునిగాయని.. మొత్తం వరదల్లో లక్షల మంది ఇబ్బందులు పడ్డారన్నారు.పంటలు,రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని సౌమ్య పేర్కొన్నారు. ఇంకా ఎన్యూ మరేషన్ కొనసాగుతోందని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతు, బాధితులకు కూటమి ప్రభుత్వం పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## వరద ఉధృతితో ఇల్లు కోల్పోయిన పాత్రికేయ మిత్రునికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సాయం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మున్నేరుకు వచ్చిన వరద ఉధృతి కారణంగా ఇంట్లోకి వరదనీరు వచ్చి ఇల్లు, ఇంట్లోని వస్తువులను కోల్పోయిన పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో ఓ దినపత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యనమదల నాగేశ్వరరావుకు జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయాన్ని అందించింది. బుధవారం సాయంత్రం పట్టణంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో వరదకారణంగా తీవ్రంగా నష్టపోయిన పాత్రికేయ మిత్రులు నాగేశ్వరరావుకు ప్రెస్ క్లబ్ తరపున తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు ముత్యాల సైదేశ్వర రావు, జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టి.ఎల్.ఎన్ ఆచార్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు కట్టా గురవయ్య, ఎస్. శ్రీనివాసరావు. పి.సాంబశివరావు.వై.నాగేశ్వరరావు. దండా రామకృష్ణ, ఆనంద్, కే.ప్రసాద్,నజీర్, చింతా శ్రీనివాసరావు. యండ్రాతి బాబూరావు ఆశీర్వాదం ఎన్.శ్రీనివాసరావు. బుర్రి వెంకట్ పాల్గొన్నారు.

## టీవీ టెక్నీషియన్లకు ఆర్థిక సహాయం



**నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణా జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ ఎం.ఎ.పాషా ఆధ్వర్యంలో విజయవాడలో వరదలో ముంపుకు గురైన టీవీ టెక్నీషియన్ మిత్రులు మొత్తం 30 మంది సభ్యులకు గాను ఒక్కొక్క టెక్నీషియన్‌కు 10,000లు చొప్పున 30మంది సభ్యులకు ఆర్థిక సహాయము అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా వరద బాధితులను ఆదుకుంటున్న సమయంలో మా ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ యూనియన్ లో ఫండ్ చాలా తక్కువ ఉండటం వలన ప్రభుత్వానికి ఫండ్ ఇవ్వలేకపోయినా గాని మా వంతు సహాయముగా వరద లో నష్ట పోయిన వారి ఎల్ఈడి టీవీ లు ప్రభుత్వం తరపున ఫ్రీ సర్వీస్ అందించుటకు 50మంది టెక్నీషియన్లను సిద్ధం చేసామన్నారు.ప్రభుత్వం అవసరాన్ని బట్టి ఇంకా సభ్యులను పంపించడం జరుగుతుందని ప్రభుత్వం తరపున ఏపీ స్కిల్ డవలప్మెంట్ అధికారులతో చర్చించమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ పాషా ని విజయవాడ టెక్నీషియన్ల సన్మానం చేశారు.



## కిడ్నీవ్యాధి బాధిత కుటుంబానికి చేయూత

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం బైపాస్ రోడ్డు ఏరియా వాస్తవ్యులు పుట్టి రమేష్ కిడ్నీ ఇన్ఫెక్షన్ తో గత 2 సంవత్సరాలుగా బాధ పడుతూ చికిత్స కోసం అనేక ఆసుపత్రులు తిరిగినప్పటికి తీవ్రమైన అనారోగ్యంతో గత నెలలో మరణించగా చికిత్స సమయంలో వారి కుటుంబం అనేక అప్పులు చేయడంతో ప్రస్తుతం వారి ఇల్లు గడవడం కూడా కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో వారు మైత్రి ఫౌండేషన్‌ను సంప్రదించగా ఈరోజు వారి తల్లికి రూ.13,000లు చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మైత్రి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కే.వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, సెక్రటరీ రాధా కృష్ణ, సభ్యులు కనకరాజు, వక్కంటి రమాదేవి, దీప్తి, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి - జనసేన భరోసాలో ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జనవాణి - జనసేన భరోసా కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎంపీ బాలశౌరి స్వీకరించారు.

## మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సబ్ కమిటీ సమావేశం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూతన ఎక్సైజ్ పాలసీపై మంగళగిరి సెబ్ కార్యాలయంలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ పాల్గొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న పాలసీ నూతన మద్యం పాలసీపై వేర్వేరు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మద్యం పాలసీల గురించి చర్చ జరిగింది.

## కృష్ణా విశ్వవిద్యాలయంలో నానో మెటీరియల్స్ మీద ఉపన్యాసం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా యూనివర్సిటీ రసాయన విభాగంలో నానో మెటీరియల్స్ మీద జె ఎన్ టీ యు...హైదరాబాద్ సీనియర్ ప్రొఫెసర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ బి. రమాదేవి మాట్లాడారు. ఈ సందర్భంగా రమాదేవి విద్యార్థులకు నానో మెటీరియల్స్ యొక్క తయారీ వివిధ రంగాలలో వాటియొక్క ఆవశ్యకత, నానో మెటీరియల్స్ లో గల విస్తృత పరిశోధన అవకాశాల గురించి వివరించారు. అంతేగాక విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి నుంచే పరిశోధన అంశాల గురించి అవగాహన ఏర్పరుచుకుంటే జీవితంలో ఉన్నతంగా స్థిర పడవచ్చన్నారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రపంచ స్థాయి రసాయన శాస్త్ర పరిశోధనశాలలు చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రమాదేవిని యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎమ్. వి. బసవేశ్వర రావు, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. రామ శేఖర రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు జి. రవి, రాంబాబు, అనిల్ కుమార్, పుష్ప లత, రసాయన శాస్త్ర విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.



## యండ్రపల్లి సీతామహాలక్ష్మికి పలువురు ఘన నివాళులు

నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్: మండలంలోని మాగల్లు గ్రామం లో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి యండ్రపల్లి శ్రీనివాస రావు మాతృమూర్తి సీతామహాలక్ష్మి పెద్దకర్మ కార్యక్రమం నందిగామ మండలం మాగల్లు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పలువురు టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాగల్లు గ్రామస్తులు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురైన కుటుంబాలకు తక్షణ సాయం క్రింద రేషన్ సరుకులు అందజేత



గన్నవరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : వరదనీటి వలన ముంపుకు గురైన కుటుంబాలకు తక్షణ సాయం క్రింద ప్రభుత్వం ప్రకటించిన రేషన్ సరుకులను యుద్ధ ప్రాతిపదికన వరదముంపుకు గురైన అన్ని కుటుంబాలను చేర్చి ప్రతి కుటుంబానికీ అందించాలని గన్నవరం నియోజకవర్గ శాసనస భ్యులు యార్లగడ్డ వెంకట్రావు పిలుపు మేరకు, బుధవారం కృష్ణాజిల్లా, గన్న వరం టౌన్ పరిధిలోని కొత్తపేట ప్రాంతంలో గన్నవరం టౌన్ టిడిపి అధ్య క్షులు జాస్తి శ్రీధర్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, కిలో చెక్కెర, కిలో వం టనూనె తదితర నిత్యావసర సరుకులను 80 కుటుంబాలకు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో 134 వ బూత్ ఇన్చార్జి సరిత దేవి బుస్సే, నాగ ప్రసాద్ బుస్సే, క్లస్టర్ ఇంచార్జ్ తంగిరాల శ్రీనివాసరావు, మల్లీశ్వరి, ఆసిఫ్ ఖాన్ పఠాన్, గంజి రాంబాబు, కోటా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు సాయం



మొవ్వ ( సెప్టెంబర్ 11) మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాదు గ్రామంలో కాజ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో స ర్వం కోల్పోయిన అగ్ని బాధిత కుటుంబాలకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ యూనిట్ ఆధ్వర్యంలో అగ్ని బాధిత కుటుంబాలకు దుస్తులు, వంట సామాగ్రి తదితరాలను ఎమ్మెల్యే కుమార్ రాజా చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ యూనిట్ ప్రతినిధులు, పలువురు అధికారులు, తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయానికి విరాళాలు



పామర్రు సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : ఇటీవల సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాకు విరాళాలను అందజేశారు. బుధవారం పామర్రు ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కలమండలం మంటాడ గ్రామ సర్పంచ్ మోటుపల్లి వీరమ్మ రూ. 50వేల నగదును ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కుమ్మరి రామారావు, మోటుపల్లి బ్రహ్మేశ్వరరావు, పండలనేని రమణ,జక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పమిడిముక్కల మండలం గురజాడ గ్రామం తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యలమంచిలి శ్రీధర్ కుమార్తె యలమంచిలి దివ్య 10,000/- నగదును ఎంఎల్ ఎ కుమార్ రాజాకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొండేటి సత్యనారాయణ, కాంద్రు అంజయ్య, జక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన తెలుగు యువత సభ్యులు



గన్నవరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : గన్నవరం తెలుగు యువత నాయకుడు పరుచూరి నరేష్ ఆధ్వర్యంలో తెలుగు యువత సభ్యులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలను అనుసరించి అనేక సేవా కార్యక్రమాలు చేశారు. వరదలు చిక్కుకున్న ప్రతి ఒక్కరికి ఆహారం త్రాగునీరు అందించటం తో పాటు వరద ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉన్న ప్రజలనుబీ ఒడ్డుకు చర్చి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా పరుచూరి నరేష్ మాట్లాడుతూ తమ నాయకుడు యార్లగడ్డ వెంకట్రావు అడుగుజాడల్లో నడుస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో యార్లగడ్డ వెంకట్రావు అభిమానులు, తెలుగు యువత సభ్యులు వరద బాధితులకు అండగా నిలిచారని చెప్పారు. యార్లగడ్డ వెంకట్రావు లాంటి వ్యక్తి గన్నవరం నియోజక వర్గం కు శాసనసభ్యులు గా ఉండటం ప్రజల అదృష్టం అని కొనియాడారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ను ఆదర్శంగా తీసుకుని రాబోవు రోజుల్లో తెలుగు యువత ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గం లోని బుడమేరు వరద ప్రాంత ప్రజలకు శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు నిలబడిన తీరు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు చల్లగుల్ల సందీప్, ముక్కపాటి చైతన్య,కొసరాజు సాయిరాం, తాటిపాముల నాగయ్య, చల్లగాలి సునీల్,, నాలుగు మండలాల యువత పాల్గొన్నారు.

# వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ




నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : వరద ముంపుకు గురై ఇళ్ళు మునిగిన మున్సిపల్ కార్మికులకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ముంపుకు గురై ఇళ్ళు మునిగిన మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘ నాయకులు ఆకుల వెంకట నారాయణ, సిఐటీయు జిల్లా నాయకులు కే గోపాల్ మాట్లాడుతూ నందిగామ అనాసాగరం, పాత కొత్త హరిజనవాడ,రైతు పేట డౌన్ లలో వందలాది ఇల్లు ముంపుకు గురయ్యాయని ప్రభుత్వం ఇటువంటి సహాయక చర్యలు చేపట్టక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా విజయవాడ పట్నంలో ఇచ్చిన విధంగా నందిగామలో నేటి మునిగిన ఇల్లు అన్నింటికీ రిపేరుకు 25వేలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉడుతా భక్తిగా దాతల సహకారంతో కొద్దిమంది మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని దీనికి సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు,సామాజిక కార్యకర్త కొరకంటి హనుమంతరావు,సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, వేల్పుల ఏసోబు,యుటిఎఫ్ నాయకులు కొంచెం లక్ష్మీనారాయణ,మహేశ్వర వెంకటేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్, ఎం శ్రీను, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నరేష్,సైదా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకి పూర్తి సహకారాన్ని అందిస్తా...



జగ్గయ్యపేట,సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : పట్టణంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మంచి భక్తి భావంతో పాటు సేవా భావం పెంపొందాలని అని అన్నారు. చదువుకునే విద్యార్థులకు పూర్తి సహకారాన్ని అందిస్తానన్నారు. ఇటీవల సంభవించిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న విద్యార్థి, విద్యార్థి నుల కుటుంబాలు ఎవరైనా పూర్తిగా దెబ్బతిని ఉన్నట్లయితే వారికి స్థానిక ఎమ్మెల్యే పదివేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వారి ఎడ్యుకేషన్ కి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాట లక్కీ డిప్ ద్వారా డ్రా తీసి గెలుపొందిన సీనియర్ ఇంటర్ విద్యార్థిని కావ్యాను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యతోపాటు సంప్రదాయ విలువలతో కూడిన కార్యక్రమాల్ని నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి సురేష్, కరస్పాండెంట్ బి సరిత డైరెక్టర్ సాయి. అధ్యాపక బంధం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు పొన్నలూరు తెలుగు తమ్ముళ్ల విరాళాలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులకు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు అందజేశారు. బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి చెక్కులు అందజేశారు. పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ తరపున రూ. 5,80,000, పైరెడ్డిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున రూ. 81,000, పసల వెంకట్రావు రూ. 50,000, సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఎనికపాటి కృష్ణ రూ. 50,000 చెక్కులను అందజేశారు. చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టానికి ఉడతా భక్తిగా తమ వంతు సాయం చేశామన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన నాయకులు, కార్యకర్తలను నారా లోకేష్ అభినందించారు. అనంతరం డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య మాట్లాడుతూ...సమాజ సేవ చేయడంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని, మానవతా దృక్పథంతో ముందుకొచ్చి వరద బాధితులకు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.

# స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు భేష్





**విజయవాడ, మేజర్ న్యూస్ :** వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకొస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల సేవలను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత కొనియాడారు. బుధవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విజయవాడ రౌండ్ టేబుల్, అమరావతి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సేవా సంస్థలు వరద బాధితులకు అందజేసే బట్టల కిట్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వరద బాధితులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒకవైపు చంద్రబాబు ప్రభుత్వం సాయమందిస్తుంటే... మరో వైపు స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తమవంతు సాయమందిస్తూ వరద బాధితులకు అండగా ఉంటున్నాయన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయమందించే చేతులు మిన్న అనే నానుడిని స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు నిజం చేస్తున్నారని కొనియాడారు. వరద బాధితులకు సాయమందించడానికి మరిన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం విజయవాడ రౌండ్ టేబుల్, అమరావతి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న బట్టల కిట్ ను మంత్రి ఆవిష్కరించారు. ఒక్కో కిట్ లో రూ.1500ల విలువ చేసే చీర, నైటీ, బెడ్ షీట్, లుంగీ, తువ్వాలు ఉన్నాయని ఆ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఇలా వెయ్యి మందికి రూ.15 లక్షల విలువ చేసే దుస్తులు పంపిణీ చేయనున్నట్లు మంత్రికి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అమరావతి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అశ్విన్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# జైలులో నేరస్థుడిని చూడ్డానికి వెళ్లిన జగన్‌కు వరద బాధితులు కనిపించడంలేదా ?

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జైలులో ఉన్న నేరస్థుడిని చూడ్డానికి వెళ్లిన జగన్మోహన్ రెడ్డికి వరద బాధితులు కనిపించడంలేదా అని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విరుచుకుపడ్డారు. హైదరాబాద్ లోని క్షత్రియ ఎంటర్ ప్రినియర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో విజయవాడ క్షత్రియ సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో అయోధ్యనగర్ క్షత్రియ భవన్‌లో బుధవారం వరద బాధితులకు 500 నిత్యావసర సరకుల కిట్లను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు సామాజిక బాధ్యతను మరచి విమర్శలు చేడం జగన్ కే చెల్లుతుందన్నారు. చుట్టపు చూపునకు వచ్చినట్టు అలా వచ్చి ఇలా వెళ్లిపోయిన జగన్ చిత్తశుద్ధితో పనిచేసిన ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటన్నారు. ప్రజలు గుణపాఠం చెప్పినా ఇంకా జగన్ కు బుద్ధిరాలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో బాధ్యతకు మించి , మంత్రులు, ఐఎఎస్ లు ఎమ్మెల్యేలతో పాటు ప్రభుత్వ యంత్రాంగమంతా వరద బాధితులకు అండగా నిలిచిందన్నారు. వార్డుకో మంత్రిని, సీనియర్ ఐఎఎస్ అధికారుల్ని నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని చంద్రబాబు పరుగులు పెట్టించారని, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇచ్చిందన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర స్వయంగా ఇబ్రహీంపట్నం వరద బాధితులకు ఆదుకునేందుకు వచ్చారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏవిధంగా దిశానిర్దేశం చేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంటే ఎంత సమర్ధవంతంగా పనిచేయగలుగుతారో విజయవాడ వరద విపత్తు నిర్వహణే నిదర్శనమన్నారు. వరద బాధితులకు సేవలందించేందుకు కేంద్ర ప్రభుత్వం 700 మంది సైనికుల్ని విజయవాడకు పంపించిందన్నారు. బుడమేరు వరదకు శాస్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వరదలు సంభవించకుండా పటిష్టమైన చర్యల్ని చేపడుతుందన్నారు. క్షత్రియ సేవా సంఘం ఇంత పెద్ద ఎత్తున బాధితులకు నిత్యావసర సరుకుల్ని అందజేయడం వారి సేవా భావానికి నిదర్శనమని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా సంస్థలు, యాజమాన్యాలు బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. విజయవాడకు మనమేమిచ్చాం అనే విధంగా అందరూ వరద బాధితుల్ని ఆదుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. వరదలు సంభవించిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఇంటింటికీ దాదాపు 2 లక్షల అత్యవసమందుల కిట్లను వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేసిందన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో 200 మెడికల్ క్యాంపుల్ని నిర్వహించామని, 450 మంది సీహెచ్వోలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారని మంత్రి తెలిపారు. మెడికల్ క్యాంపులు, 104 మొబైల్ మెడికల్ వాహనాల్లోనూ అన్ని మందులూ అందుబాటులో ఉంచామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఉండేందుకు 900 మంది వైద్య సిబ్బంది యాంటీ లార్వా ఆపరేషన్ లో నిమగ్నమయ్యారని మంత్రి పేర్కొన్నారు. 5 ప్రైవేట్ మెడకల్ కాలేజీలు, రెండు ప్రభుత్వ మెడకల్ కాలేజీలకు చెందిన స్పెషలిష్టు డాక్టర్లు తీవ్రంగా దెబ్బతిన్న 16 వార్డుల్లో వైద్య శిబిరాల్లో వైద్య సేవలు, చికిత్స అందిస్తారన్నారు. బాధిత కుటుంబాల తలుపు తట్టి మరీ వైద్య ఆరోగ్య శాఖ సేవలందిస్తోందని, చరిత్రలో ఎన్నడూ ఈ రకంగా ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ ఐదేళ్ల పాటు ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించినందునే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం సమర్ధవంతంగా వరద బాధితుల్ని ఆదుకుందన్నారు. క్షత్రియ సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ పెనుమత్స అప్పలరాజు మాట్లాడుతూ ఆదివారం నాడు సింగ్ నగర్ లో బాధితులకు మరో 500 నిత్యావసర సరకుల కిట్లను, 2 వలే దుప్పట్లను అందజేస్తామన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, క్షత్రియ ఎంటర్ ప్రినర్స్ ఫెడరేషన్ (హైదరాబాద్) ప్రతినిధి వేగేశ్న వెంకటేశ్వర రాజు, క్షత్రియ సేవా సంఘం ప్రెసిడెంట్ సాగి నరసింహరాజు, జనరల్ సెక్రటరీ ఉద్దరాజు విజయరామరాజు, క్రత్రియ యువజ సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వైయస్ జగన్‌కు బిగ్ రిలీఫ్...



**విజయవాడ, మేజర్ న్యూస్ :**వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. పాస్‌పోర్ట్ కేసులో ఏపీ హైకోర్టు బుధవారం తీర్పును వెలువరించింది. పాస్ పోర్టును రెన్యువల్ చేయాలని ఆదేశించింది. ఐదేళ్లపాటు వైఎస్ జగన్ పాస్‌పోర్టును రెన్యువల్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు ఇటీవలే సీబీఐ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. ఈ క్రమంలో వైఎస్ జగన్ జనరల్ పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన నేపథ్యంలో డిప్లమాటిక్ పాస్ పోర్టు రద్దు అయ్యింది. ఈ క్రమంలో జనరల్ పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పాస్ పోర్టు ఇచ్చేందుకు కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్ పోర్టు కార్యాలయం అడగడంతో వైఎస్ జగన్ విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

### ఐదేళ్లపాటు పాస్‌పోర్టు రెన్యువల్

విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో వైఎస్ జగన్ పాస్ పోర్టుపై వాదనలు జరిగాయి. విదేశాలకు వెళ్లేందుకు వీలుగా సాధారణ పాస్‌పోర్టు మంజూరు చేయాలని కోర్టును ఆశ్రయించారు. కేవలం ఒక సంవత్సరం చెల్లుబాటుతో కూడిన పాస్‌పోర్ట్‌ను అతనికి జారీ చేయవచ్చని తీర్పు చెప్పింది. అయితే వైఎస్ జగన్ మాత్రం తనకు అయిదేళ్లకు పాస్‌పోర్ట్ కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఈ పిటిషన్‌పై ఇరువాదనలు విన్న ధర్మాసనం వైఎస్ జగన్‌కు జనరల్ పాస్‌పోర్టు ఇవ్వాలని ఆదేశించింది. ఐదేళ్లపాటు పాస్‌పోర్టును రెన్యూవల్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

### విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు బిగ్ రిలీఫ్ దక్కింది. వైఎస్ జగన్ బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు సీబీఐ కోర్టు తీర్పు వెల్లడించింది. అక్రమాస్తుల కేసులో వైఎస్ జగన్ ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు అనుమతించవద్దు అని సీబీఐ కోర్టులో వాదించింది. అయితే యూకేలో చదువుతున్న కుమార్తె వద్దకు సెప్టెంబరు మొదటి వారంలో వెళ్లడానికి అనుమతించాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రఘురాం వాదనలు విన్నారు. ఇరువాదనలు విన్న సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి. రఘురాం అనుమతి మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

### సెప్టెంబర్ 3నుంచి 25 వరకు అనుమతి

అక్రమాస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. సెప్టెంబర్ 3 నుంచి 25 వరకు కుమార్తె పుట్టినరోజు కోసం యూకే వెళ్లేందుకు ఆయనకోర్టు అనుమతి కోరగా అందుకు సీబీఐ కోర్టు అంగీకారం తెలిపింది. అయితే ఈ పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నంబర్, మెయిల్ వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. అంతేకాదు వైఎస్ జగన్‌కు కొత్తకాల పరిమితితో పాస్ పోర్టు జారీ చేయాలని కూడా సీబీఐ కోర్టు ఆదేశించింది.

### అనుమతి ఇవ్వొద్దని సీబీఐ వాదనలు

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టును ఆశ్రయించారు. అక్రమాస్తుల కేసులో బెయిల్ మీద ఉన్న వైఎస్ జగన్‌కు విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి తప్పనిసరి అనే సంగతి తెలిసిందే. గతంలో కూడా వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేముందు కోర్టు అను మతులు తీసుకున్నారు. తాజాగా బ్రిటన్‌కు వెళ్లేందుకు అనుమతించాలని వైఎస్ జగన్ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబరు మొదటి వారంలో యూకేలో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతించాలని కోరారు. అయితే జగన్ పిటిషన్‌ను పరిశీలించిన సీబీఐ కోర్టు.. దీనిపై సీబీఐ వివరణ కోరింది. అయితే సీబీఐ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు అని కోర్టును కోరిన సంగతి తెలిసిందే. తదుపరి విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది. అయితే నేడు సీబీఐ కోర్టు జగన్ విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### సాధారణ పాస్ పోర్ట్ తీసుకున్న జగన్

ఇకపోతే2019లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన డిప్లొమాటిక్ పాస్‌పోర్టును పొందారు. అయితే ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమితో జగన్ అధికారం కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న డిప్లొమాటిక్ పాస్‌పోర్టును ఈ నెల 1న విజయవాడ బందరు రోడ్డులోని పాస్‌పోర్టు ఆఫీస్‌లో సమర్పించి సాధారణ పాస్‌పోర్టు తీసుకున్నారు. అయితే ఒక ఏడాదికి మాత్రమే రెన్యువల్ చేయడంతో ఐదేళ్లపాటు కావాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఐదేళ్లపాటు జనరల్ పాస్ పోర్టు రెన్యువల్ చేయాలని ఆదేశించింది.

# రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధికి రూ.2కోట్లు అందించిన జీఈఎఫ్



**విజయవాడ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తయారీదారులైన జెమిని ఎడిబుల్స్ & ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా) బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సహాయ, పునరావాస పనులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధికి రూ.2కోట్లు అందించింది. శ్రీ అక్షయ్ చౌదరి గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్, జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సహా జీఈఎఫ్ ఇండియా అధికారులు రూ. 2 కోట్లు ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు అందజేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరదలను సృష్టించటంతో పాటుగా గృహాలు, పంటలు, మౌలిక సదుపాయాలను విస్తృతంగా నాశనం చేశాయి. ఫలితంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగటం తో పాటుగా జీవనోపాధిని కోల్పోయింది. ఈ సవాలు సమయంలో జీఈఎఫ్ ఇండియా రాష్ట్రానికి చేయూత అందించ టానికి కట్టుబడి వుంది. వరద ప్రభావిత ప్రాంతాలకు తక్షణ, సమర్థవం తమైన సహాయాన్ని అందించడానికి, కొనసాగుతున్న సహాయక చర్యలకు మద్దతు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయడానికి కంపెనీ కట్టుబడి ఉంది. శ్రీ అక్షయ్ చౌదరి, గ్రూప్ వైస్ ప్రెసిడెంట్, జెమిని ఎడిబుల్స్ & ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ఆయిల్స్ తయారీ దారులు) మాట్లాడుతూ "ఈ విపత్తు వల్ల ప్రభావితమైన ప్రజల స్థిరత్వం, శక్తిని చూసి మేము చలించిపోయాము. ఈ తోడ్పాటు కొంత ఉపశమనం కలిగించటంతో పాటుగా ప్రస్తుతం జరుగుతున్న కీలకమైన పునరావాస చర్యలకు మద్దతు, సహాయాన్ని అందిస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ సవాలు సమయంలో మేము ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా ఉంటాము, వారికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము.." అని అన్నారు. జెమినీ ఎడిబుల్స్ & ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తయారీదారులు) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వద్ద, మేము సమిష్టి చర్య, కార్పొరేట్ బాధ్యతను విశ్వసిస్తున్నాము. ఇటీవలి వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్లోని అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు సహాయ నిధికి మా సహకారం ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి, రాష్ట్ర పునరుద్ధరణ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలనే మా నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు.

# ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన






**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీన్ని వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. ఈ నెల 9వ తేదీన విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సృజన బుధవారం సందర్శించారు. క్లెయిమ్ల స్వీకరణ, సెటిల్మెంట్కు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా, బీమా కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇప్పటికే అయిదు వేల వరకు క్లెయిమ్లు రాగా నాలుగు వేల వరకు క్లెయిమ్లను అక్కడికక్కడే సెటిల్మెంట్కు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. డాక్యుమెంటేషన్ తదితర విషయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ కేంద్రంలో సేవలందించడం జరుగుతోందని కలెక్టర్ సృజన వివరించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు ఉన్నారు.



## 24న కృష్ణా జిల్లా మత్స్య సహకార సంఘం ఎన్నికలు

### కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం ఎన్నికకు సంబంధించి కలెక్టర్ డీకే బాలాజీ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 24న ఎన్నికలు నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్లో పేర్కొన్నారు. 17వ తేదీన నామినేషన్ల స్వీకరణ, 18న పరిశీలన, 19న ఉపసంహరణకు గడువు ఇచ్చారు. 24వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్ నిర్వహించి అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందన్నారు.

## బాధితులను పూర్తిగా ఆదుకుంటాం.. ఎవరు అధైర్య పడొద్దు






**పామర్రు సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామంలో బుడమేరు, వన్నేరు డ్రైన్ పొంగి వరద నీరు గ్రామంలోకి రాగా ముంపుకు గురైన గ్రామస్తులను పామర్రు శాసనసభ్యుడు కుమార్ రాజా బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ముంపునకు గురైన బాధితులు సర్వం కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తపరచగా తాము అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎవరు అధైర్య పడద్దని ధైర్యం చెప్పారు. బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని నష్టాల అంచనాలను రూపొందించిన అనంతరం బాధితులకు నష్టపరిహారం అందించి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి సేవా ఫౌండేషన్ సమకూర్చిన నిత్యవసర సరుకులు, కూరగాయలు వర్ల కుమార్ రాజా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ (చంటి), మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉజ్జినేని అనిల్ కుమార్, అమరావతి సేవా ఫౌండేషన్కు చెందిన అట్లూరి శ్రీనివాసరావు, సూరపనేని సత్యనారాయణ, నున్న నాగరాజు ఫ్రెండ్ సర్కిల్లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

**పామర్రు సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల ప్రత్యేక బృందం బుధవారం పామర్రు నియోజకవర్గం పరిధిలోని తోట్ల వల్లూరు మండలం రొయ్యూరులో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద నష్టం పరిశీలించింది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నియోజకవర్గంలో వరద నష్టం వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కేంద్ర బృందాన్ని కలిసి వరద నష్టం వివరించి, సంబంధిత ఛాయాచిత్రాలు కేంద్ర బృందానికి చూపి రైతులను ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం లో కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం నాయకత్వంలో కేంద్ర రోడ్డు రవాణా, హైవే మంత్రిత్వ శాఖ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్, హైదరాబాదులోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రో డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్వీఎస్పి.శర్మ సభ్యులుగా ఉన్న కేంద్రబృందం పర్యటించింది.

## ప్రజెంటేషన్ ద్వారా వరద నష్టం వివరాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తాడేపల్లి గుంటూరు జిల్లా కార్యాలయంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అంతర మంత్రిత్వ కేంద్ర బృందానికి జిల్లాలో భారీ వర్షాలు వరదలకు దెబ్బతిన్న పంటలు వంతెనలు రహదారులు తదితర నష్టం వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు




**నందిగామ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** నందిగామ బార్ అసోసియేషన్ సభ్యుడైన యరగాని వీరబాబు వారి కుటుంబ సభ్యులపై, దౌర్జన్యంగా, అసభ్య పదజాలంతో దూషించి, మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన, అక్రమంగా వీరబాబు ఇంటిలోనికి ప్రవేశించి, వారిని వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసిన, వారిపై, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని న్యాయవాదులు రెండవ రోజు కోర్టు విధులను బహిష్కరించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరసన కార్యక్రమం ఉధృతం చేస్తామని న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సూర్య దినపత్రిక నందు

కంచికచర్ల, చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో

పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999